www.prajasakti.com
ప్రజాశక్తి
గురువారం 6 ఏప్రిల్ 2023
5
చిత్తూరు





ఎర్రబాట


కార్మికులకు కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని, మినిమం పెన్షన్ రూ.10 వేలు ఇవ్వాలని, రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలని, చీకటి చట్టాలను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ఉవ్వెత్తున సాగిన కార్మిక కర్షక 'చలో ఢిల్లీ' కార్యక్రమంలో పొలిట్‌బ్యూరో సభ్యులు బివి రాఘవులుతో తిరుపతి జిల్లావాసులు

బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి బాబు జగ్జీవన్ రామ్

• చిత్తూరు పార్లమెంటు సభ్యులు రెడ్డప్ప

ప్రజాశక్తి-చిత్తూరు అర్బన్: బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి బాబు జగ్జీవన్ రామ్ అని చిత్తూరు పార్లమెంటు సభ్యులు ఎన్.రెడ్డప్ప పేర్కొన్నారు. బుధవారం ఉదయం జిల్లా కలెక్టర్ యం.హరి నారాయణన్, జెడ్పీ వైస్ చైర్పర్సన్ రమ్య, సాంఘిక సంక్షేమ మరియు సాధికారత అధికారిణి డాక్టర్ రాజ్యలక్ష్మి, ఆర్డీఓ రేణుక, దళిత, గిరిజన సంఘాల నాయకులతో కలిసి భారత మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా స్థానిక గంగినేని చెరువు వద్ద ఉన్న ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ దేశంలోనే బడుగు బలహీన వర్గాల భవిష్యత్తుకు అనేక సంస్కరణలు తీసుకొచ్చిన గొప్ప నాయకుడని తెలిపారు. అనంతరం బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటంతో ఊరేగింపుగా బి.ఆర్ అంబేద్కర్ భవనం వరకు ర్యాలీ గా చేరుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సి కార్పొరేషన్ ఈడీ నరసింహులు, మురి గేష్, నాగేశ్వర రావు, డివిఎంసి సభ్యులు బాబు, దేవిడ్, రాజ్ కుమార్, దేవరాజులు, మునుస్వామి, రవి, చెంగయ్య, దామోదరం, మురగయ్య వరదరాజులు దళిత గిరిజన సంఘ నాయకులు ర్యాలీలో పాల్గొన్నారు.

● అందరికీ స్ఫూర్తి దాత బాబు జగ్జీవన్ రామ్ అని జిల్లా కలెక్టర్ ఎం.హరి నారాయణన్ పేర్కొన్నారు. బుధవారం ఉదయం స్థానిక బి.ఆర్ అంబేద్కర్ భవనంలోని బాబు జగ్జీవన్ రామ్ సమావేశం హాల్లో స్థానిక ఎమ్మెల్యే శ్రీనివాసులు, జెడ్పీ వైస్ చైర్ పర్సన్ రమ్య, సాంఘిక సంక్షేమ మరియు సాధికారత అధికారిణి డాక్టర్ రాజ్యలక్ష్మి, ఆర్డీఓ రేణుక ల తో కలిసి రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు నిర్వహించిన బాబు జగ్జీవన్ రామ్ జయంతి మహోత్సవ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీనివాసులు మాట్లాడుతూ దేశంలో అంటరానితనం అనేది నిర్మూలించిన ఏకైక వ్యక్తి బాబు జగ్జీవన్ రామ్ అని తెలిపారు. జెడ్పీ వైస్ చైర్పర్సన్ రమ్య మాట్లాడుతూ బలహీన వర్గాలలో పుట్టి దేశానికి ఉప ప్రధాని, వివిధ శాఖల మంత్రిగా పని చేసిన మహోన్నత వ్యక్తి బాబు జగ్జీవన్ రామ్ అన్నారు. అనంతరం దళిత, గిరిజన సంఘాల నాయకులు, జిల్లాలోని దళితులు, గిరిజనులకు అందించి సేవలకు గుర్తుగా 10 మంది సభ్యులను జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే, ప్రశంసపత్రంతో పాటు శాలవలతో సన్మానించారు. ఎస్సి కార్పొరేషన్ ఈడీ నరసింహులు, గృహ నిర్మాణ సంస్థ పిడి పద్మనాభం, దళిత, గిరిజన సంఘాల నాయకులు పాల్గొన్నారు.



చిత్తూరు: బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న చిత్తూరు ఎంపీ రెడ్డప్ప

● స్థానిక బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి సిపిఐ, దళిత కుల పోరాట సమితి ఆధ్వర్యంలో పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ నాగరాజు, జిల్లా సహాయ కార్యదర్శి జనార్ధన్, నగర కార్యదర్శి గోపీనాథ్, దళిత కుల పోరాట సమితి జిల్లా నాయకులు చంద్ర, రఘు మహిళా నాయకులు జయలక్ష్మి, రమాదేవి, లత, ప్రియా పాల్గొన్నారు.

వి.కోట: సమతావాది, అణగారిన వర్గాల ఆశాజ్యోతి బాబు జగ్జీవన్ రామ్ 116 వ జయంతిని పురస్కరించుకుని బుధవారం మండలంలోని వివిధ దళిత సంఘాల ఆధ్వర్యంలో స్థానిక అంబేద్కర్ కూడలి వద్ద ఆయన చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. నాయకులు సుబ్రహ్మణ్యం, బాస్ నాయకులు దొరస్వామి, గణపతి, వినోద్, నారాయణ, ఉపాధ్యాయులు కొఠారి వెంకట రత్నం, జయప్ప పాల్గొన్నారు.

పుంగనూరు: బాబు జగ్జీవన్ రామ్ 116 వ జయంతి వేడుకలను స్థానిక అంబేద్కర్ సర్కిల్లో దళిత ప్రజా సంఘాలు, మహాజన సోషలిస్టు పార్టీ, మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ బి నరసింహులు మాట్లాడుతూ దళిత, అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం పోరాడిన యోధుడు అని అన్నారు. నాగేనాయక్, ఎస్సీ, ఎస్టీ మానిటరింగ్ కమిటీ సభ్యులు న్యాయవాది శ్రీనివాస్, రాజ పాల్గొన్నారు.

పలమనేరు: పట్టణంలో సిఐటియు ఆఫీసులో బుధవారం బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలను కెవిపిఎస్, సిఐటియు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి అన్నూరి ఈశ్వర్ సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు గిరిధర్ గుప్తా ఐద్వా జిల్లా కన్వీనర్ భువనేశ్వరి మాట్లాడుతూ ఆయన ప్రముఖ భారతీయ కార్యకర్త, అణగారిన వర్గాల హక్కులకు పోరాడినట్లు తెలిపారు. స్థానిక సిఐటియు పట్టణ కార్యదర్శి పాదం సుబ్రహ్మణ్యం, కెవిపిఎస్ నాయకులు పాకాల సుబ్రహ్మణ్యం, గుర్రం సుబ్రహ్మణ్యం, బిల్డింగ్ వర్క్ నాయకులు సుధాకర్ పాల్గొన్నారు.

బంగారుపాళ్యం: స్వాతంత్ర్య సమరయోధులను స్మరించుకోవడం మన బాధ్యత అని ఎంపీపీ అమరావతి జిల్లా వ్యవసాయ సలహా మండలి ఛైర్మన్ పాలకూర రామచంద్రా రెడ్డి అన్నారు. బుధవారం మండల అభివద్ధి కార్యాలయంలో బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు జరిగాయి. ముఖ్య అతిథిగా జిల్లా వ్యవసాయ సలహా మండలి ఛైర్మన్ రామచంద్రా రెడ్డి, వైస్ ఎంపీపీ శిరీష్ రెడ్డి, జడ్పిటిసి సోమ శేఖర్, మండల కో ఆప్షన్ ఫిరోజ్ అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

రామకుప్పం: మండల శివారులోని ఎస్సీ హాస్టల్లో బాబు జగ్జీవన్ రామ్ ఘనంగా జరుపుకున్నారు. బుధవారం ఎస్సీ హాస్టల్లో ఎమ్మార్పీఎస్ నేతలు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కేక్ కత్తిరించి విద్యార్థులకు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ సీనియర్ నేత వెంకటేష్, రాఘవేంద్ర, రామకష్ణ, నాగరాజు, వెంకటేష్, విద్యార్థులు పాల్గొన్నారు.

సోమల: మండల కేంద్రమైన సదుం బిఆర్ అంబేద్కర్ భవన్‌లో బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా అంజలి ఘటించారు. స్వాతంత్ర సమరయోధులు, సంఘ సంస్కర్త, కుల రహిత సమాజం కోసం పోరాడిన మహా నేత అని పలువురు కొనియాడారు. దళిత బహుజన నాయకులు మల్లేపల్లి శ్రీనివాసులు, చింతపల్లి రామచంద్రయ్య, శ్రీరాములు పాల్గొన్నారు.



చిత్తూరు: బాబు జగ్జీవన్ రామ్ జయంతి సభలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్



చిత్తూరు: బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న సిపిఐ నాయకులు



పుంగనూరు



పలమనేరు



సోమల



వి.కోట

వైసీపీకి ప్రజల బ్రహ్మారథం: డిప్యూటీ సీఎం

ప్రజాశక్తి-కార్వేటినగరం: రాష్ట్రంలో చారిత్రాత్మక సంక్షేమాలు అందించి ఆదరిస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డికి రాష్ట్ర ప్రజలు బ్రహ్మారథం పడుతున్నారని డిప్యూటీ సీఎం కళత్తూరు నారాయణస్వామి అన్నారు. బుధవారం కార్వేటినగరం పెద్ద దళిత వాడ, చిన్నదళితవాడ, పాత సంతవీధి, ముస్లీంకాలనీలలో సర్పంచ్ ధనంజయవర్మ, ఎంపీపీ లతబాలాజీ, మండల కన్వీనర్ శేఖర్ రాజు ఆధ్వర్యంలో కొనసాగిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమానికి ఉప ముఖ్యమంత్రి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అనంతరం నారాయణస్వామి ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమాలు అందుతున్నాయా లేదా అని ఆరా తీశారు. కార్వేటినగరం పెద్ద దళితవాడకు చెందిన గోవిందస్వామి మాట్లాడుతూ నా పెద్ద కొడుకు ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి అని, ఆయన 30 సంవత్సరాల వరకు సీఎంగా ఉంటూ నాలాంటి అనాధలకు అండగా ఉండాలని నిత్యం సూర్యభగవానుడిని ప్రార్థిస్తున్నాని చెప్పారు. అనంతరం కాలనీలో మురుగునీటి కాలువలు, సీసీ రోడ్డు, ఇళ్ల స్థలాలు, ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు చేయాలని పలువురు మహిళలు ఉప ముఖ్యమంత్రి దష్టికి తీసుకొచ్చారు. అలాగే పలువురు విద్యావంతులు డీఎస్సీ కావాలనీ కోరడంతో స్పందించిన ఉప ముఖ్యమంత్రి మేజర్ పంచాయతీకి సుమారు 400 మందికి పద్మసరస్సు వద్ద ఇంటి స్థలాలు సిద్ధం చేస్తామని లబ్ధిదారులకు హామీ ఇచ్చారు. అలాగే సీసీ రోడ్లు, మురుగు నీటికాలువలు ఏర్పాటుకు సంబంధిత అధికారులను ఆదేశించి, మురుగునీటి కాలువలపై మూతల ఏర్పాటు చేయాలని ఆదేశించారు. అదే విధంగా డీఎస్సీలో అయినా ప్రభుత్వ ఉద్యోగాల్లో ఏదైనా మెరిట్లోనే ఇవ్వడం జరుగుతుందన్నారు. అవసరమైతే పలు ప్రైవేటు కంపెనీలలో వారి యొక్క విద్యా అర్హతను బట్టి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని నిరుద్యోగులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర యువత ప్రధాన కార్యదర్శి ధనంజయ రెడ్డి, మునస్వామి, చందురాజు, ఎంపీడీవో మోహన మురళీ, తహాశీల్దార్ పుల్లారెడ్డి, ఏపీఎం విజయకుమార్, ఏడీఈ నాగరాజు, సచివాలయ, సిబ్బంది, కార్యదర్శులు, వాలంటీర్లు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



లబ్ధిదారులతో మాట్లాడుతున్న డిప్యూటీ సీఎం నారాయణస్వామి

తాడేపల్లి ప్యాలెస్‌కే జగన్ పరిమితం : సిపిఐ

చిత్తూరు అర్బన్ : తాడేపల్లి ప్యాలెస్‌కు జగన్మోహన్‌రెడ్డి పరిమితమయ్యారని సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జగదీష్ విమర్శించారు. బుధవారం ఎస్‌టియు కార్యాలయంలో టి.జనార్ధన్ అధ్యక్షతన సమావేశం జరిగింది. జగదీష్ మాట్లాడుతూ దేశంలో 2014లో అధికారంలోకి వచ్చిన బిజెపి ఎనిమిదేళ్లు పూర్తవుతున్నా ప్రజలకు ఏమి చేసిందన్నారు. లక్షల కోట్లను కార్పొరేట్లకు దోచి పెడుతున్నారన్నారు. ఈ సమావేశంలో ఎ.రామానాయుడు, ఎస్.నాగరాజు, టి.జనార్ధన్, గోపీనాథ్, కోదండ పాల్గొన్నారు.

ఓటర్ 'పవర్' ఏంటో చూపించారు..!

శభాష్ లీలాప్రసాద్ : సిఐటియు

ప్రజాశక్తి - తిరుపతి టౌన్

ఓటర్లకు లీలాప్రసాద్ ఆదర్శమని, ఓటరు పవరేంటో తన ఫిర్యాదు ద్వారా తెలియజేశారని సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు కందారపు మురళి అభినందించారు. ప్రతి ఓటరూ లీలాప్రసాద్‌లా స్పందిస్తే ఎన్నికల్లో అక్రమాలకు చెక్ పెట్టినట్లవుతుందన్నారు. తిరుపతి ఎంకెనాయుడు కాలనీలో నివసిస్తున్న లీలాప్రసాద్ టిటిడి సూపరింటెండెంట్‌గా విధులు నిర్వహిస్తున్నాడు. ఈ నేపథ్యంలో ఇటీవల జరిగిన పట్టభద్రుల ఎన్నికల్లో ఓటు నమోదు చేసుకున్నారు. అయితే తనను 'నాట్ అన్ ఇండియన్ సిటిజన్ మే బి రిజెక్టెడ్' అని చూపింది. తిరుపతిలో నివాసం లేని కారణంగా ఓటును తిరస్కరిస్తున్నట్లు ఎలక్షన్ వెబ్‌సైట్‌లో పెట్టారు. గత మూడు ఎన్నికల నుంచి తాను ఓటు వేస్తున్నానని అధికారులను సంప్రదించినా ఫలితం లేకుండా పోయింది. దీంతో ఎన్నికల్లో తన ఓటు హక్కును వినియోగించుకోలేకపోయారు. తనకు జరిగిన అన్యాయంపై రాష్ట్రపతికి, ఎన్నికల కమిషన్‌కు, సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేశారు. ఈ విషయమై తీవ్రంగా స్పందించిన ఎన్నికల కమిషన్ జిల్లా కలెక్టర్‌కు, రాష్ట్ర ఎన్నికల కమిషన్‌కు, రిటర్నింగ్ అధికారికి పరిశీలించి తగు చర్యలు తీసుకోమని ఆదేశాలు జారీ చేసింది. దీంతో ఉరుకులు పరుగులతో అధికారులు జరిగిన పొరబాటును పరిశీలించారు. కిందిస్థాయి అధికారుల నిర్లక్ష్యం కారణంగా ఈ పొరబాటు జరిగిందని గుర్తించారు. సంబంధిత వ్యక్తులను గుర్తించి చర్యలు తీసుకోవాలని నిర్ణయించడంతో ఇపుడు లీలాప్రసాద్ చుట్టూ సంబంధిత ఉద్యోగులు కాళ్లరిగేలా తిరుగుతూ తమను కాపాడాలని వేడుకుంటున్నారు. లీలాప్రసాద్‌లా ఫిర్యాదు చేయడం, ప్రశ్నించడం ప్రతి ఓటరు అలవరచుకుంటే సాధ్యమైనంత మేరకు అక్రమాలను అడ్డుకున్నట్లు అవుతుందని, నకిలీ ఓట్లు అరికట్టడానికి, పారదర్శకంగా ఎన్నికలు నిర్వహించవచ్చని పేర్కొన్నారు.



జగనన్న ఇళ్లకు రూ.5 లక్షలివ్వాలి

రౌండ్‌టేబుల్ సమావేశంలో వక్తలు

ప్రజాశక్తి-తిరుపతి సిటి

రాష్ట్రవ్యాప్తంగా జగనన్న కాలనీల్లో ఇళ్ల నిర్మాణాలపై నిర్లక్ష్యం వీడి రూ. 5లక్షలు మంజూరు చేయాలని సిపిఎం, సిపిఐతో పాటు పలు రాజకీయ పార్టీలు డిమాండు చేశాయి. స్థానిక బైరాగిపట్టెడలోని సిపిఐ కార్యాలయంలో అఖిలపక్షంతో రౌండ్‌టేబుల్ సమావేశాన్ని బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి వందవాసి నాగరాజు, ఆర్‌పిఐ అధ్యక్షులు అంజయ్య మాట్లాడుతూ జగనన్న కాలనీలు ఎంఎల్‌లకు వరంగా, పేదలకు శాపంగా మారాయన్నారు. పేద ప్రజల సొంతింటి కలను నెరవేర్చని ద్రోహిగా జగన్మోహన్‌రెడ్డి చరిత్రలో నిలిచిపోతారని విమర్శించారు. జగనన్న కాలనీలో భూములను వైసిపి నాయకులకు విక్రయాల ద్వారా కోట్లాది రూపాయలను కట్టబెట్టారని ధ్వజమెత్తారు. గతంలో వామపక్ష పార్టీలు అన్యాక్రాంతానికి గురైన ప్రభుత్వ భూములపై పోరాడి పారదర్శకంగా పేదలకు పంపిణీ చేశారని గుర్తు చేశారు. జగనన్న ఇంటి నిర్మాణానికి 5 లక్షలు మంజూరు చేయాలని, పట్టణాల్లో రెండు సెంట్లు, గ్రామాల్లో మూడు సెంట్ల స్థలం కేటాయించాలన్నారు. జగనన్న ఇళ్లు నిర్మించుకునే వారు సిమెంట్, స్టీల్, ధరలు కూలీ ఖర్చులు విపరీతంగా పెరగడంతో ఇంటి నిర్మాణానికి దాదాపు 7 లక్షలు అవుతుండంతో లబ్దిదారులు అప్పుల పాలవుతున్నారని తెలిపారు. ఇళ్లపేరుతో దేశంలోనే ఏ ముఖ్యమంత్రి ఇలాంటి దోపిడీకి పాల్పడలేదన్నారు. ఎస్‌సి, ఎస్‌టిలకు మేనమామని అని చెప్పే జగన్ వారికి లబ్దిచేకూర్చే 27 సంక్షేమ ప థకాలను రద్దు చేశారని ధ్వజమెత్తారు. రాష్ట్ర ముఖ్యమంత్రికి ఆదానిపై ఉన్న ప్రేమ రాష్ట్ర ప్రజలపైన లేదని విమర్శించారు. సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గసభ్యులు హరినాథ్‌రెడ్డి, తిరుపతి మాజీ ఎంఎల్‌ఏ, టిడిపి నాయకురాలు సుగుణమ్మ మాట్లాడుతూ రాష్ట్రంలో జగనన్న ఇంటిపట్టాల పంపిణీ ఆర్భాటంగా జరిగిందే తప్పా, జగనన్న కాలనీల్లో 10 శాతం పేదల ఇంటినిర్మాణాలు జరిగిన దాఖలాలు లేవని ఎద్దేవా చేశారు. గత ప్రభుత్వంలో ప్రజల సొమ్ముతో నిర్మించిన టిడ్కో ఇళ్లను ఇంత వరకు పంపిణీ చేయలేదని, ప్రజాధానాన్ని దుర్వినియోగం చేయడం జగన్ ప్రభుత్వానికి తగదన్నారు. ప్రస్తుతం పెరిగిన గృహ నిత్యావసర వస్తువుల ముడిసరుకులు ధరలతో పోలిస్తే ప్రభుత్వం ఇస్తున్న రూ.180 లక్షల ఏ మూలకు సరిపోదన్నారు. ఈ మొత్తాన్ని 5 లక్షలకు పెంచాలని డిమాండు చేశారు. ఈ సమావేశంలో సిపిఐ నగర కార్యదర్శి విశ్వనాథ్, టిడిపి కార్పొరేటర్ ఆర్‌సి మునికృష్ణ, మహిళా సంఘం జిల్లా కార్యదర్శి నదియా, ఏఐఎస్‌ఎఫ్ జిల్లా అద్యక్షులు ఉదయ్‌కుమార్, బిల్డింగ్ వర్కర్స్ నాయకులు శ్రీరాములు, ఆటో యూనియన్ నాయకులు శివ, ప్రజానాట్యమండలి నాయకులు జింక నాగరాజు, పద్మనాభరెడ్డి, గోవిందస్వామి, ప్రమీల, అఖిల, సూరి, ప్రవీన్, ఓం రాజ్, వినయ్ తదితరులు పాల్గొన్నారు.



రౌండ్‌టేబుల్ సమావేశంలో మాట్లాడుతున్న వి.నాగరాజు

ప్రజా సమస్యల పరిష్కారానికి 'గడప గడపకు మన ప్రభుత్వం'

చిత్తూరు అర్బన్ :

'గడపగడపకు మన ప్రభుత్వం' కార్యక్రమాన్ని 34వ వార్డు (కన్నయ్య నాయుడు కాలనీ) ధర్మరాజుల గుడిలో చిత్తూరు శాసనసభ్యులు శ్రీనివాసులు పూజలు చేసి ప్రారంభించారు. గడప గడపకు వెళ్లి సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చిన ఈ మూడు సంవత్సరాలలో రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలకు ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలు అందిందీ లేనిది స్వయంగా ఎమ్మెల్యే అడిగి తెలుసుకున్నారు. డ్రైనేజీ, లైట్లు, కరెంట్ పోల్స్, రోడ్స్, , ఇంటి పట్టాలు, వాటర్ ప్లాంట్, రిటైనింగ్ వాల్ లేవు అని స్థానికులు సమస్యలను ఎమ్మెల్యే దష్టికి తీసుకొచ్చారు. ఈ సమస్యలను వీలైనంత త్వరలో పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో 24వ డివిజన్ వైఎస్‌ఆర్సిపి నాయకులు ప్రేమ్, కో ఆప్షన్ మెంబర్ అను , ఆగ్రోస్ డైరెక్టర్ రమణ, చిత్తూర్ నగరపాలక సంస్థ మేయర్ అముద , డిప్యూటీ మేయర్ చంద్ర శేఖర్ , చూడ చైర్మన్ పురుషోత్తం రెడ్డి , మొదలియార్ స్టేట్ డైరెక్టర్ జ్ఞాన జగదీష్, మార్కెట్ కమిటీ చైర్మన్ రాహుల్ రాజారెడ్డి పాల్గొన్నారు.

7 నుంచి 'మా నమ్మకం నువ్వే జగన్'

చిత్తూరు అర్బన్ : 'మా నమ్మకం నువ్వే జగన్' అనే కార్యక్రమాన్ని ఏడో తేదీ శుక్రవారం నుంచి నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలోనూ నిర్వహిస్తున్నట్లు పూతలపట్టు శాసనసభ్యులు ఎంఎస్‌బాబు తెలిపారు. బుధవారం పూతలపట్టు వైఎస్‌ఆర్‌సిపి కార్యాలయంలో సచివాలయాల కన్వీనర్లతో జరిగిన సమావేశంలో పోస్టర్లను ఆవిష్కరించారు. జగన్మోహన్‌రెడ్డి ఎంతో ఉన్నతాశయంతో పేదల అభ్యున్నతికి కృషి చేస్తున్నారన్నారు.

ఘనంగా రాజగోపాల్‌నాయుడు జయంతి

ప్రజాశక్తి - చిత్తూరు అర్బన్: స్వాతంత్ర్య సమరయోధులు, మాజీ ఎంపి పాటూరు రాజగోపాల్‌నాయుడు 103వ జయంతి సందర్భంగా చిత్తూరు జిల్లా తవణంపల్లి మండలం దిగువమాఘం గ్రామంలో రాజన్న మెమోరియల్ పార్కునందు జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. ఆయన గారాలపట్టి, మాజీ మంత్రివర్యులు గల్లా అరుణకుమారి, అమరరాజా వ్యవస్థాపక అధ్యక్షులు గల్లా రామచంద్రనాయుడు కలిసి ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. అలాగే గల్లా అరుణకుమారి ముద్దుల మనవడు, యువ హీరో గల్లా అశోక్ పుట్టినరోజు పురస్కరించుకుని గ్రామ ప్రజలు భారీ కేక్ కట్‌చేశారు. గల్లా అరుణకుమారి మాట్లాడుతూ తన తండ్రి రాజగోపాల్‌నాయుడు, అశోక్ జన్మదినం ఒకేరోజు రావడం చాలా సంతోషకరమన్నారు. అశోక్ సినీరంగంలో అంచెలంచెలుగా ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో దిగువమాఘం సర్పంచి గోపి, మాజీ సర్పంచి కుమార్‌నాయుడు, వైస్‌సర్పంచి శ్రీధర్‌నాయుడు, గల్లా అశోక్ అభిమానులు సురేష్ ఎల్లంపల్లి పాల్గొన్నారు.



కేక్ కోసి పెడుతున్న గల్లా అరుణకుమారి

మహిళలకు చేయూత: పెద్దిరెడ్డి



మాట్లాడుతున్న మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి

ప్రజాశక్తి-పుంగనూరు: రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి మహిళలకు చేయూత ఇచ్చినట్లు రాష్ట్ర విద్యుత్, భూగర్భ గనుల శాఖ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అన్నారు. బుధవారం మూడవ విడత వైఎస్ఆర్ ఆసరా లబ్ధి దారుల పంపిణీలో భాగంగా పుంగనూరు మునిసిపాలిటీ పరిధిలోని 6351 లబ్ధిదారులకు రూ.5.72 కోట్లు, పుంగనూరు మండలంలో 969 సంఘాలలోని 9115 సభ్యులకు రూ.8.24 కోట్ల మెగా చెక్కులను జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్.వెంకటేశ్వర్, తంబళ్లపల్లి ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథ్ రెడ్డిలతో కలిసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గత టిడిపి పాలనలో మహిళలకు అనేక ఆశలు చూపి చంద్రబాబు ఎగ్గొట్టాడన్నారు. ముఖ్యమంత్రి ఎన్ని కల పాదయాత్రలో ఇచ్చిన హామీ మేర కు వైఎస్ఆర్ ఆసరా పథకాన్ని ప్రవేశపెట్టి అమలు చేస్తున్నారన్నారు. వైఎస్ఆర్ ఆసరా కింద జిల్లాలో 3 విడతలలో మొత్తం రూ.1,298 కోట్లు చెల్లించడం జరిగిందని తెలిపారు. ఇందులో భాగంగా మూడవ విడతలో రూ.5.72 కోట్లు మొత్తం రూ.17.12 కోట్లు లబ్ధి చేకూర్చడం జరిగిందన్నారు. రాష్ట్ర వైసీపీ కార్యదర్శి పెద్దిరెడ్డి, ఎంపీపీ అక్కిసాని భాస్కర్ రెడ్డి, మున్సిపల్ ఛైర్మన్ అలీమ్ భాష అధికారులు, ప్రజాప్రతినిధులు, స్వయం సహాయక సంఘ మహిళలు పాల్గొన్నారు.

చిన్నారి వైద్యానికి సాయం

ప్రజాశక్తి-నగరి: చిత్తూరు బాలాజినగర్‌కు చెందిన నగరి ప్రభుత్వాస్పత్రి వైద్యులు మహేష్‌కుమార్, కల్వగుంట సరిత దంపతుల ఏడు నెలల పాప రుద్రాంక్షికి బైలియరి అట్రిసియం వ్యాధి సోకింది. దీంతో వారు చెన్నైలోని డాక్టర్ రేలా ఇన్‌స్టిట్యూట్, మెడికల్ సైన్సస్ ఆస్పత్రిని సంప్రదించారు. చిన్నారిని పరీక్షించిన వైద్యులు నయం చేయడానికి రూ.22 లక్షలకు పైగా ఖర్చు అవుతుందని సూచించారు. దీంతో దిక్కుతోచని దంప తులు మంత్రి ఆర్కే రోజాకు వారి బాధను వివరించారు. తల్లి మనసుతో ఆలోచించిన మంత్రి ఈ అంశాన్ని సీఎం సహాయనిధి విభాగానికి తీసుకెళ్లి పరిస్థితిని వివరించారు. దీంతో చిన్నారి వైద్య ఖర్చులకు రూ.22 లక్షలు మంజూరైంది. ఈ మేరకు ముఖ్యమంత్రి ప్రత్యేక కార్యదర్శి డాక్టర్ హరికష్ణ నుంచి చికిత్స అందించే వైద్యశాలకు కూడా ఉత్తర్వులు అందాయి. మంజూరు పత్రాలను మంత్రి ఆర్కేరోజా తన క్యాంప్ కార్యాలయంలో బుధవారం చిన్నారి తల్లిదండ్రు లకు అందించారు. తాను ప్రాణం పోసిన చిన్నారికి ముఖ్యమంత్రి, మంత్రి పునర్జన్మ నిస్తున్నారని ఇది జీవితాంతం మరువలేని సాయమని చిన్నారి తల్లి ఆనందభాష్పాలు విడిచింది. వారితో మంత్రి మాట్లాడుతూ వైద్యులుగా ఎందరినో ఆదుకున్న మీ పాపకి మంచే జరుగుతుందని ఆశీర్వదించారు. అవసరమైన వైద్యం చేయించాలని, డాక్టర్ రేలా ఇన్స్టిట్యూట్ అండ్ మెడికల్ సెంటర్ ఆసుపత్రి నిర్వాహకులతో ఫోన్‌లో మంత్రి మాట్లాడారు.



చిన్నారి తండ్రికి మంజూరు పత్రాలను అందిస్తున్న మంత్రి

ఇచ్చిన హామీలను పూర్తి చేశాం: మంత్రి




ప్రజాశక్తి-సోమల: ఎన్నికల సందర్భంగా మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలలో ప్రభుత్వం ఏర్పాటు చేసినప్పటి నుండి ఇప్పటివరకు 98.44% హామీలను నెరవేర్చినట్లు మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అన్నారు. బుధవారం మండల కేంద్రమైన సోమలలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణంలో ఆసరా చెక్కుల పంపిణీ కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ఆయన మాట్లాడారు. విద్య, వైద్యం, మహిళల అభివద్ధి, సంక్షేమ పథకాల అమలు లక్ష్యంగా ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి పరిపాలన సాగిస్తున్నారన్నారు. మండలంలో ఏనుగుల దాడిలో పంట నష్టపోయిన పలువురు రైతులకు రూ. 6.57 లక్షల నష్టపరిహార చెక్కులను అందజేశారు. చిత్తూరు ఎంపీ రెడ్డప్ప, జిల్లా, నియోజకవర్గ, మండల స్థాయి అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

గంగవరం: మండలంలోని డ్వాక్రా మహిళలకు బుధవారం వైఎస్సార్



ఆసరా 3వ విడతలో భాగంగా మండల పరిధిలోని 1055 సంఘాలలోని 10222 మంది మహిళా సభ్యులకు రూ.10,35,29,329 ల చెక్కును జడ్పీ ఛైర్మన్ జి.శ్రీనివాసులు, ఎమ్మెల్యే ఎన్.వెంకటే గౌడ లు అందజేశారు. అనంతరం సీఎం జగన్ మోహన్ రెడ్డి చిత్ర పటానికి మహిళలు పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో ఎంపిపి వెంకటరమణ, జడ్పిటిసి పార్వతి చంద్రన్న, కన్వీనర్ మోహన్ రెడ్డి, ఇతర ప్రజా ప్రతినిధులు, అధికారులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

అధిక ధరలకు సినిమా టిక్కెట్ల అమ్మకం



ప్రజాశక్తి-రొంపిచెర్ల: మండలంలో సినిమా టికెట్ల ధరలు మండుతున్నాయి. ఇటీవల దసరా సినిమా విడుదల అవ్వడం జరిగింది. అయితే ఈ సినిమాకు టికెట్టుకు ఎమ్మార్పీ రూ. 50 వసూలు చేయవలసి ఉండగా థియేటర్ యజమానులు, డిస్ట్రిబ్యూటర్లు కుమ్మక్కై ఒక్కో టికెట్ ధర రూ.100 కు విక్రయిస్తున్నట్లు సినిమా ప్రేక్షకులు వాపోతున్నారు. అదేవిధంగా సినిమా థియేటర్లలో పార్కింగ్ పేరుతో వాహనాలకు డబ్బులు వసూలు చేస్తున్నారు. దీనిపై పలువురు అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని విమర్శలు కూడా ఉన్నాయి. ఇప్పటికైనా సినిమా టికెట్లను ఎమ్మార్పీ ధరలకు అమ్మాలని సినిమా ప్రేక్షకులు కోరుతున్నారు.

తిరుపతి ఎమ్మెల్యేకు జన్మదిన శుభాకాంక్షలు




ప్రజాశక్తి-వెదురుకుప్పం: తిరుపతి ఎమ్మెల్యే భూమన కరుణాకర్ రెడ్డిని, ఉప ముఖ్యమంత్రి కళత్తూరు నారాయణస్వామి బుధవారం కలిసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యేకి శాలువా కప్పి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గంగాధర నెల్లూరు నియోజకవర్గ వైసీపీ నాయకులు, మాంబేడు మాజీ ఎంపీటీసీ సభ్యులు బండి రోశి రెడ్డి, కష్ణారెడ్డి పాల్గొన్నారు.

తాగునీటి సమస్యకు పరిష్కారం



ప్రజాశక్తి-బైరెడ్డిపల్లి: మండలంలోని లక్కనపల్లి పంచాయతీ పరిధిలోని శెట్టిపల్లి గ్రామంలో తాగునీటికి ఇబ్బందిపడుతున్న ప్రజల దాహార్తిని తీర్చేందుకు సర్పంచ్ కృష్ణారెడ్డి బుధవారం మోటారును ఏర్పాటు చేయించారు. ఈ సందర్భంగా కృష్ణారెడ్డి మాట్లాడుతూ రాబోవు వేసవి కాలాన్ని దష్టిలో పెట్టుకొని పంచాయతీలోని అన్ని గ్రామాల్లో తాగునీటి సమస్య తలెత్తకుండా తగిన జాగ్రత్తలు తీసుకుంటున్నామని తెలిపారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి చిన్న సుబ్రహ్మణ్యం, వైస్ సర్పంచ్, ప్రభాకర్ రెడ్డి, గోవింద రెడ్డి, అంజి, మణి రెడ్డి పాల్గొన్నారు.

వైభవంగా సీతారాముల కల్యాణోత్సవం



ప్రజాశక్తి-గంగాధర నెల్లూరు: మండలంలోని కొండేపల్లె పంచాయతీ పద్మాపురం గ్రామ సమీపంలోని శ్రీ సంజీవరాయ స్వామి ఆలయంలో సీతారాముల కల్యాణోత్సవం వైభవంగా నిర్వహించారు. శ్రీరామ నవమి నేపథ్యంలో బుధవారం ఆలయ మూలవిరాట్టు సంజీవరాయ స్వామి, విఘ్నేశ్వర, నవగ్రహ, నాగదేవతలకు అభిషేకం పూజలు నిర్వహించారు. అనంతరం ఉత్సవ మూర్తులైన సీతారాములకు పట్టువస్త్రాలు, పూలహారాలతో అలంకరణలు చేసి, అర్చకులు వేద మంత్రాలు నడుమ కల్యాణోత్సవం వేడుకలను వైభవంగా నిర్వహించారు. ఈ పూజల్లో పాల్గొన్న భక్తులకు ఆలయంలో అన్నదానం చేశారు. భాగతారణి జ్యోత్స్న శ్రీమద్రామాయణ హరికథ కాలక్షేపం చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త తాలూరు గోపాల్ నాయుడు, గ్రామ పెద్దలు, గ్రామస్తులు, అర్చకులు, భక్తులు పాల్గొన్నారు.

ముగిసిన కొల్లాగుంట జాతర

ప్రజాశక్తి-కార్వేటినగరం: మండల పరిధిలోని కొల్లాగుంట గ్రామంలో వెలిసిన నడివీధి గంగమ్మ జాతర బుధవారం కోలాహలంగా ముగిసింది. ఈ సందర్భంగా మహిళలు ఆనవాయితీ ప్రకారం చిత్తూరు-పుత్తూరు జాతీయ రహదారిపై వెలసిన పడివేటమ్మ ఆలయం వద్ద పొంగళ్లు వండి పిండి దీపాలతో నైవేద్యం సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. ముందుగా నడివీధి గంగమ్మను పట్టు వస్త్ర సుగంధ భరిత పుష్పమాలికలు, విశేష ఆభరణాలతో సుందరంగా అలంకరించి గ్రామ వీధుల్లో మేళ తాళాల మధ్య అంగరంగ వైభవంగా ఊరేగించారు.

సబ్ స్టేషన్‌కు స్థలం మంజూరు చేయాలి



ప్రజాశక్తి-బైరెడ్డిపల్లి: మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో బుధవారం ఎంపీపీ రెడ్డప్ప అధ్యక్షతన మండల సర్వ సభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యుత్ శాఖ హేమచంద్రుడు మాట్లాడుతూ కొన్ని రోజులకు ముందు వర్షం కారణంగా 35 బోర్ల దగ్గర విద్యుత్ ట్రాన్స్ఫార్మర్లు మరమ్మతులకు నోచుకోగా వాటికి నూతన ట్రాన్స్ఫారాలు అమర్చామని అలాగే గొల్ల చీమలపల్లి పంచాయతీ పరిధిలో నూతన సబ్ స్టేషన్ మంజూరైన విషయం తెలిసిన విషయమే. కానీ స్థలం లేక నిర్మించలేక పోతున్నామని త్వరలో రెవిన్యూ శాఖ వారి స్పందించి స్థలం మంజూరు చేస్తే నిర్మాణం పనులు పూర్తి చేయొచ్చని లేకపోతే వేరొక చోటికి ప్రభుత్వం వారి ఉత్తర్వుల మేరకు మరొక చోటకి మార్చాలని తెలియపరచగా వెంటనే ఎంపీపీ స్పందించి సభలోనే రెవెన్యూ శాఖ వారిని స్థలం మంజూరు చేయాలని తెలిపారు. ఆరోగ్యశాఖ డాక్టర్ విజయచంద్ర మాట్లాడుతూ మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ప్రైవేట్ భవనంలో ఉండటం వల్ల చాలా ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుంది త్వరగా నూతన భవనం పనులు పూర్తిచేసి ఇస్తే చాలా బాగుంటుందని అన్నారు. అనంతరం దేవదొడ్డి సంఘమిత్ర పనితీరు పై సమస్యలు తలెత్తాయని గ్రూపు సభ్యుల ఆదేశాల మేరకు దేవదొడ్డి సర్పంచ్ తెలియపరచగా స్థానిక వెరిఫై చేసి తప్పులు ఉంటే తొలగించాలని ఎంపీడీవోని కోరారు. ఎపిఎం సమాధానం చెబుతూ గ్రామ సంఘ సభ్యులతో కలిసి తెలుసుకొని చర్యలు తీసుకుంటామని తెలియపరిచారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి కేశవులు, ఎంపీపీ ఎం రెడ్డప్ప, ఎంపీడీవో రాజేంద్ర బాలాజీ, 24 శాఖల అధికారులు, సర్పంచులు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

రైతుకు వెన్నుదన్నుగా ఆర్బీకేలు: మంత్రి రోజా



ప్రజాశక్తి-నగరి: రైతు భరోసా కేంద్రాలు రైతులకు వెన్నుదన్నుగా ఉన్నాయని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, యువజన సర్వీసుల, క్రీడా శాఖ మంత్రి ఆర్కే రోజా అన్నారు. బుధవారం మండలంలోని ఎం.కొత్తూరు గ్రామంలో రూ.21.8 లక్షల వ్యయంతో నూతనంగా నిర్మించిన రైతు భరోసా కేంద్రాన్ని ఆమె ప్రారంభించారు. అనంతరం ప్రకతి వ్యవసాయ సిబ్బంది ఏర్పాటుచేసిన సేంద్రీయ పంటల ప్రదర్శనను ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతుకు అవసరమైన ఎరువులు, విత్తనాలు, వ్యవసాయ మెలకువలు, యంత్రాలు ఆర్బీకేల వద్దే వారికి అందుబాటులో లభ్యమౌతోందన్నారు. నీతి ఆయోగ్ సభ్యులు కూడా ఆర్బీకే వ్యవస్థను ప్రశంసించారన్నారు. అనేక రాష్ట్ర ప్రభుత్వాలు తమ రాష్ట్రాల్లో దీన్ని అమలు చేయడానికి ఆసక్తి చూపుతూ అధ్యయనం చేస్తున్నాయన్నారు. దేశంలోనే కాదు ఇప్పుడు ఇతర వ్యవసాయ దేశాల్లోను ఆర్బీకే పద్ధతిపై ఆశక్తిగా ఉన్నాయన్నారు. జగనన్న నేతత్వంలో రైతు సంక్షేమ ప్రభుత్వం నడుస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రి సోదరులు రామ్‌ప్రసాద్ రెడ్డి, ఎంపీపీ భార్గవి, వైస్ ఎంపీపీలు కన్నియప్ప, వెంకటలక్ష్మి, ఆర్బీకే ఛైర్మన్ బుజ్జిరెడ్డి, పీఏసీఎస్ ఛైర్మన్ తిరుమలరెడ్డి, ఇన్‌ఛార్జి ఎంపీడీవో శేషగిరి రావు, వ్యవసాయ అధికారి రాఘవేంద్రయాదవ్, సర్పంచ్ నరసింహులు, జగదీష్, శ్రీనివాసులు, డిల్లిబాబు, నాగయ్యనాయుడు, వడివేలు, ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా మున్సిపల్ కమిషనర్ జన్మదిన వేడుకలు



ప్రజాశక్తి-నగరి: మున్సిపల్ కమిషనర్ వెంకట్రామిరెడ్డి జన్మదిన వేడుకలను మున్సిపల్ కార్యాలయంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. మున్సిపల్ ఛైర్మన్ పీజీ నీలమేఘం, మున్సిపల్ సిబ్బంది ఏర్పాటు చేసిన పుట్టినరోజు కేక్‌ను మున్సిపల్ కమిషనర్ కట్‌చేసి అందరికీ పంచారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ తన సొంత ఖర్చులతో మున్సిపల్ కార్యాలయంలోని సిబ్బంది 63 మందికి దుస్తులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు సికె.దయానిధి, కె.ఇంద్రయ్య, మోహన్ రాజ్, మేనేజర్ శేఖర్, డీఈ పి.నరేష్ బాబు, ఏఈలు కె.రమేష్, కార్యాలయపు సిబ్బంది పాల్గొన్నారు.


నేత్రపర్వంగా రథోత్సవం

ప్రజాశక్తి-రామకుప్పం: మండల కేంద్రంలో నెలకొన్న అన్నపూర్ణాంబ సమేత కాశీ విశ్వేశ్వర స్వామి రథోత్సవం నేత్రపర్వంగా జరిగింది. బుధవారం ఉదయం స్వామివారికి విశేష పూజలు నిర్వహించి భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. ఉత్సవ మూర్తులను వేద పండితులు సుందరంగా అలంకరించి రథోత్సవం పై అధిరోహించారు. చుట్టుపక్కల గ్రామాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి రథాన్ని లాగారు. మంగళ వాయిద్యాలు, వేద పండితుల మంత్రోచ్చారణ నడుమ ఆలయ మాడవీధుల్లో విహరింపజేశారు. భక్తులు అరటి పళ్ళు దవనంతో రథంపై వేసి మొక్కులు తీర్చుకున్నారు. అడుగడు గునా కొబ్బరికాయలు కొట్టి కర్పూర హారతిలిచ్చి గోవింద నామ స్మరణలతో మార్మోగించారు. ఆలయ నిర్వాహకులు భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ఉభయ దారులుగా సజ్జల చంగారెడ్డి వారి కుటుంబీకులు వ్యవహరించారు.



శాంతి స్థాపనలో పీఠాధిపతులదే కీలకం

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి: సమాజంలో శాంతిని నెలకొల్పడంలో పీఠాధిపతులది కీలకపాత్రని స్థానిక ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి అన్నారు. శుక బ్రహ్మాశ్రమ 25వ ఆరాధనోత్సవాల్లో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆశ్రమానికి విచ్చేసిన పలువురు పీఠాధిపతులను కలిసి వారు చేస్తున్న సేవలను కొనియాడారు. వారిని జ్ఞాపికలు, వస్త్రాలతో సత్కరించారు. కార్యక్రమంలో దేవస్థానం ఛైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులు, పట్టణ అధ్యక్షుడు పగడాల రాజు, అడ్వకేట్ దశరధరామిరెడ్డి, ప్రసాద్ నాయుడు, రత్నం రెడ్డి, ముత్యాల వెంకటకృష్ణ, పెరుమాళ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.




టీడీపీ హయాంలోనే అభివృద్ధి



ప్రజాశక్తి-పుత్తూరు టౌన్: టీడీపీ హయాంలోనే అభివృద్ధి పనులు జరిగాయని.. నగరి నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జి గాలి భానుప్రకాష్ అన్నారు. ఆయన ఆదేశాల మేరకు బుధవారం పుత్తూరులోని 22 వార్డులో ఇదేం ఖర్మ.. మన రాష్ట్రానికి కార్యక్రమం చేపట్టారు. చిత్తూరు పార్లమెంటరీ టీఎన్‌టీసీ అధ్యక్షులు రావిళ్ళ మాధవ నాయుడు, పట్టణ ప్రధాన కార్యదర్శి ఎన్ ఎన్ ధనపాల్, హనుమంత నాయుడు, జయచంద్ర నాయుడు, వెంకటేశు, ఈశ్వర్ యాదవ్, చిట్టి యాదవ్, చీరల మోహన్, హమీద్ బాషా, గురు, దొరసామి, నాగరత్నం, రజిని, మోహన పాల్గొన్నారు.

ఎన్‌బీకేఆర్‌ఐఎస్‌టీలో క్రీడా పోటీలు

ప్రజాశక్తి -కోట : విద్యానగర్‌లోని ఎన్బీకేఆర్ ఇంజినీరింగ్ కళాశాలలో వార్షిక క్రీడా పోటీలను కళాశాల డైరెక్టర్ డాక్టర్ వి.విజయ్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగాయి. ఈ సందర్భంగా కళాశాల పీడీ మల్లికార్జున్‌రెడ్డి మాట్లాడుతూ గత నెలరోజుల నుంచి పోటీలను నిర్వహించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా బుధవారం గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు, ప్రశంసాపత్రాలను అందించారు. ; కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.



రెడ్డి ప్రసాద్ ఎంపిక



ప్రజాశక్తి-పలమనేరు: జాతీయ రిపబ్లిక్ సేన రాష్ట్ర యువజన అధ్యక్షులుగా పలమనేరు రూరల్ మండలం కుర్మాయి గ్రామానికి చెందిన రెడ్డి ప్రసాద్‌ను ఎంపిక చేసినట్లు రిపబ్లిక్ సేనా జాతీయ అధ్యక్షులు ఆనంద రాజ్ అంబేద్కర్ బుధవారం ప్రకటించారు. అందులో భాగంగా మంగళవారం సాయంత్రం కర్ణాటక రాష్ట్రం బెంగళూరు పట్టణంలోని ఓ ఫంక్షన్ హాల్ లో వివిధ రాష్ట్రాల నుంచి విచ్చేసిన ముఖ్య నాయకులతో నిర్వహించిన సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రిపబ్లిక్ సేన పార్టీని దేశంలో నలు మూలలకు తీసుకెళ్లడానికి ప్రతి ఒక్కరూ కషి చేయాల్సి ఉందని పిలుపునిచ్చారు. ఆనంద రాజ్ అంబేద్కర్‌ని కలిసిన వారిలో జాతీయ మానవ హక్కులు జిల్లా అధ్యక్షులు డి.వి.మునిరత్నం, కార్యదర్శి వేలాయుధం, బాబు మోహన్, రాజేశ్వరి, సుబ్రహ్మణ్యం, భూదేవి, మాధవి, పార్థసారథి తదితరులు పాల్గొన్నారు.

ఎస్సైకి సన్మానం



ప్రజాశక్తి-వెదురుకుప్పం: మండలంలో ఇటీవల సబ్ ఇన్‌స్పెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన ఎస్ లోకేష్ ను బుధవారం పోలీస్ స్టేషన్‌లో మండల వైసీపీ నాయకులు సన్మానించారు. ఈ సందర్భంగా వైసీపీ నాయకులు మాట్లాడుతూ పచ్చికాపల్లం టౌన్‌లో నిత్యం ప్రజలు, వాహనాల తో రద్దీగా ఉంటూ ట్రాఫిక్‌తో ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ఎస్ఐ కి తెలిపారు. సన్మానించిన వారిలో మండల వైసీపీ సాంస్కృతిక అధ్యక్షులు, యస్ ఆర్ పురం మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ కె.రవికుమార్ రెడ్డి, మండల వైసీపీ యూత్ అధ్యక్షుడు బి.నరేష్ రెడ్డి, యువ నాయకుడు కోనంగి పల్లి హేమ శేఖర్ రెడ్డి తదితరులు ఉన్నారు.

వైభవంగా కల్యాణోత్సవ వేడుకలు



ప్రజాశక్తి-నగరి: పట్టణ పరిధిలోని కరకం రేశ్వర స్వామి ఆలయంలో కళ్యాణోత్సవ వేడుకలు బుధవారం వైభవంగా జరిగాయి. ఈ సందర్భంగా ఉదయం హోమపూజలు నిర్వహించి మూలవర్లకు, ఉత్సవర్లకు అభిషేక అర్చనలు చేశారు. పౌర్ణమి తిథి, ఉత్తరానక్షత్రం, అమయోగంతో కూడిన తులాలగ్నము నందు కామాక్ష్యాంబ కరకంతేశ్వర స్వాములకు పంగుణోత్తర తిరుకళ్యాణోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా మధ్యాహ్నం ఆలయంలో భక్తులకు కళ్యాణోత్సవ విందు ఏర్పాటు చేశారు. నగరి శివాలయ కమిటీ వారు, ఎం. కస్తూరి కష్ణారెడ్డి, ఎఎం రాధాకష్ణ, శివాలయ అయ్యప్ప భక్తబంద సంక్షేమ సేవాసంఘం వారు ఉభయదారులుగా వ్యవహరించారు. రాత్రి స్వామిని, అమ్మవారిని పురవీధుల్లో ఊరేగించారు. భక్తులు కొబ్బరికాయలు కొట్టి, కర్పూరహారతులు ఇచ్చి స్వాములను దర్శించుకున్నారు. ఉత్సవ ఉభయదారులకు నిర్వాహకులు ఆలయమర్యాదలు చేసి ప్రసాదాలు అందించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త సుబ్రమణ్యం, అర్చకులు దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

మొహమ్మద్ ఫక్రుద్దీన్ ట్రస్టు సేవలు అభినందనీయం



ప్రజాశక్తి-గూడూరు టౌన్: మొహమ్మద్ ఫక్రుద్దీన్ ట్రస్ట్ సేవలు అభినందనీయమని స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ఛైర్ పర్సన్ దేవసేనమ్మ అన్నారు. బుధవారం గూడూరు పట్టణంలోని షాదీమంజిల్‌లో మొహమ్మద్ ఫక్రుద్దీన్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో రంజాన్ పండుగ సందర్భంగా 786 మంది మహిళలకు చీరలు , 100 మందికి లుంగీలను స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ఛైర్ పర్సన్ చేతుల మీదుగా అందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గత 13 సంవత్సరాల నుంచి తండ్రి పేరుపై సేవా సంస్థను స్థాపించి అనేక సేవా కార్యక్రమాలు చేస్తున్న మగ్దూమ్‌ను మనస్ఫూర్తిగా అభినందిస్తున్నానన్నారు. వారి సేవలకు గాను తాను పీఎస్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ తరపున రూ.50 వేలు అందించినట్లు తెలిపారు. దర్గా వెల్ఫేర్ అధ్యక్షులు రియాజ్ అహ్మద్ మాట్లాడుతూ మగ్దూమ్ నిత్యం సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని కొనియాడారు. సభాధ్యక్షుడు మొహమ్మద్ అన్వర్ మాట్లాడుతూ ఎమ్ ఎఫ్ చారిటబుల్ ట్రస్ట్ నిర్వహించే ప్రతి కార్యక్రమంలో తనకు భాగస్వామ్యం కల్పిస్తున్న తమ్ముడు మగ్దూమ్‌కు అభినందనలు తెలిపారు. ఈద్గా యూత్ అసోసియేషన్ అధ్యక్షుడు షబ్బీర్ మాట్లాడుతూ నిరుపేద నిరాశ్రయులకు అండగా మొహమ్మద్ ఫక్రుద్దీన్ చారిటబుల్ ట్రస్ట్ ఆవిర్భవించిందన్నారు. కార్యక్రమంలో వైసీపీ నాయకులు షేక్.కాలేషా, షేక్ హాషిం సంస్థ అధ్యక్షులు మగ్దూమ్, రియాజ్ అహ్మద్, మొహమ్మద్ అన్వర్, మొహమ్మద్ మగ్దూమ్, ఈద్గా యూత్ షబ్బీర్, అర్షద్, కాలేష,షేక్ హాషిం, యస్దాని, బాబు, జమీర్, కబీర్, సందాని బాషా, కరీముల్లా, గయాజ్, గోల్డెన్ గౌస్ తదితరులు పాల్గొన్నారు.

నేర వార్తలు

ఈతకు వెళ్లి విద్యార్థి మృతి



ప్రజాశక్తి-కుప్పం: మండలంలోని మటార్ల పల్లి గ్రామంలో బావిలో ఈతకు వెళ్లి విద్యార్థి మరణించిన సంఘటన బుధవారం చోటుచేసుకుంది. మృతుడి మిత్రుల వివరాలు మేరకు.. కుప్పం పట్టణంలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో మొదటి సంవత్సరం కంప్యూటర్ సైన్స్ చదువుతున్న హరికష్ణా రెడ్డి తన మిత్రులతో కలసి ఈతకు వెళ్లారని తెలిపారు. మతుడికి ఈత రాకపోవడంతో బావిలోనే మరణించడం జరిగిందన్నారు. మరణించిన విద్యార్థి అనంతపురం జిల్లా గోరంట్ల గ్రామానికి చెందిన ఈశ్వర్ రెడ్డి కుమారుడు హరికష్ణ రెడ్డి గా తెలిపారు. సమాచారం అందుకున్న కళాశాల సిబ్బంది, అగ్నిమాపక సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకుని, మతదేహాన్ని బావి నుండి బయటకు తీసినట్లు తెలిపారు. అనంతరం శవ పరీక్ష నిమిత్తం మతదేహాన్ని కుప్పం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటన పై కుప్పం పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

టిప్పర్ ఢీకొని ఇల్లు ధ్వంసం



ప్రజాశక్తి-గంగాధర నెల్లూరు: స్థానికంగా రోడ్ పక్కన గల ఓ ఇంటిని టిప్పర్, లారీ ఢీకొని ఇల్లు సగానికిపైగా ధ్వంసమైన సంఘటన మండలంలో బుధవారం చోటుచేసుకుంది. స్థానికుల కథనం మేరకు వివరాలు... మండలంలో చిత్తూరు-తచ్చూరు హైవే రోడ్ నిర్మాణ పనుల్లో భాగంగా కెసిపి ప్రైవేటు కంపెనీలో హైవే రోడ్డు కాంట్రాక్టర్‌కు సంబంధించి మంగళవారం అర్ధరాత్రి ముష్టిపల్లి కొండవద్ద మట్టిలోడ్‌కు వెళుతూ టిప్పర్, లారీ అదుపుతప్పి రోడ్ పక్కన గల నరసింహారెడ్డి ఇంటిని ఢీకొట్టాయి. ఈ ఘటనలో ఇల్లు ధ్వంసమై, నరసింహారెడ్డికి, ఆతని కుమారుడు జయకుమార్‌లకు తీవ్రగాయాలయ్యాయి. ఈ ప్రమాదంలో వీరు ప్రాణాలతో బయటపడడంతో కుటుంబ సభ్యులు ఊపిరి పీల్చుకున్నారు. కాగా నరసింహారెడ్డి భార్య ప్రియ, కుమార్తె దీపికలకు ఎలాంటి గాయాలు కాలేదు. అయితే టిప్పర్, లారీ డ్రైవర్లను పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం. తమ కుటుంబం నివాసం ఉంటున్న ఇల్లు ధ్వంసమైందని, ఈ ప్రమాదంలో ఇద్దరికీ తీవ్ర గాయాలు అయ్యాయని బాధితులు పేర్కొన్నారు. ఈ ప్రమాదం మరింత తీవ్రంగా జరిగి ఉంటే మా కుటుంబ సభ్యులందరి ప్రాణాలు గాల్లో కలిసిపోయి ఉండేదని ఆందోళన వ్యక్తం చేశారు. తమకు జరిగిన నష్టానికి ప్రభుత్వ పరంగా ఆదుకోవాలని బాధిత కుటుంబ సభ్యులు విలేకరుల వద్ద కన్నీటి పర్యంతం అయ్యారు.

సారా ఊట ధ్వంసం



ప్రజాశక్తి-నగరి: చిత్తూరు డీఎస్ఈవో ఆదేశాల మేరకు చిత్తూరు డీటీఎఫ్, ఇంటెలిజెన్స్ బందం సంయుక్తంగా నగరి మండలంలోని అడవికొత్తూరు గ్రామంలోని అడవికొత్తూరు కాలనీ, గుండేపల్లి, గొల్లకండ్రిగ, రాజుగుంట, కొండగుట్టల్లో బుధవారం రైడ్ చేసి రాజుగుంట నుంచి అడవికొత్తూరు మార్గంలో 3 కిలోమీటర్ల పరిధిలో 400 లీటర్ల సారా ఊటను గుర్తించారు. అడవికొత్తూరు నుంచి 1.5 కిలోమీటర్ల దూరంలో కొండగుట్టల మధ్య 800 లీటర్ల సారా ఊటను గుర్తించారు. ఈ సారా ఊటను ధ్వంసం చేసి సారా తయారీలో పాత్ర దారులైన అడవికొత్తూరు కాలనీకి చెందిన బి.ఆనందన్, గుండేపల్లికి చెందిన కె. మునస్వామి, పి. విజయ్, గొల్లకండ్రిగకు చెందిన ఇ. లక్ష్మీపతి, అడవికొత్తూరుకు చెందిన టి. ఆనంద రాజ్‌లను అదుపులోకి తీసుకొని నగరి ఎస్ఈబీ స్టేషన్‌కు తరలించారు. ఈ దాడిలో సీఐలు ఎ.మాధవస్వామి, రఘు, ఎస్ఐలు మస్తాన్‌వలి, పద్మ, ఆర్ఎస్ఐ ప్రసాద్, సిబ్బంది శ్రీనాథ రెడ్డి, నాగరాజ, దశరధ, గౌతమ్ పాల్గొన్నారు.

గరుడ వాహనంపై కోదండ రామస్వామి

ప్రజాశక్తి-బైరెడ్డిపల్లి: కోదండ రామస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా బుధ వారం బైరెడ్డిపల్లి గ్రామ పురవీధుల్లో గరుడ వాహనంలో కోదండ రామస్వామి దర్శనమిచ్చారు. భక్తులు అధిక సంఖ్యలో హాజరై పురోహితులతో పూజలు నిర్వహించి, తీర్థప్రసాదాలు అందుకుని స్వామివారి కపకు పాత్రులయ్యారు.